క్లుప్తంగా

వైద్యఖర్చులకు ఆర్థికసాయం


నగదు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందుతున్న 1వ వార్డుకు చెందిన లక్ష్మణ్ వైద్యఖర్చులకు గానూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సదరు యువకుడిని పరామర్శించి వారి కుటుంబసభ్యులకు నగదు అందించారు. ఎమ్మెల్యేకు లక్ష్మణ్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను గుర్తించండి

యాడికి: గ్రామాల్లో 15 ఏళ్ల పైబడిన క్రీడాకారులను గుర్తించాలని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈఓఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఎంఈఓ లు కాశెప్ప, ధనలక్ష్మి, పీఈటీలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై అధికారుల నిలదీత


మున్సిపల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభమైంది. కౌన్సిలర్లు తాగునీటి సమస్యపై అధికారులను నిలదీశారు. త్వరలోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు వరలక్ష్మి, పద్మలతరెడ్డి, కౌన్సిలర్లు బుసా రూపావతి, అంజల, సులోచన, వరదరాజులు, ఖాజాఖాన్, అరవిందబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

గుంతకల్లుటౌన్: సంక్షేమ రథసారధి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ తెలిపారు. వీసీ నైరుతిరెడ్డి ప్రాతినిధ్యం 24వ వార్డులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మల్లికార్జున, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, జేసీఎస్ కన్వీనర్ పాల్గొన్నారు.

యల్లనూరు: వెన్నపూసపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: తక్కళ్లపల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం గాండ్లపాడు సర్పంచ్ సాయిభారతి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈఓఆర్డీ ఆనంద్ తదిరులు పాల్గొన్నారు.


నార్పల మండలం హెచ్.సోదనపల్లిలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

పామిడి: పామిడిలోని మదీనా-1 సచివాలయం, పాళ్యం సచివాలయ ఆవరణలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈఓఆర్డీ బీవీ శశికళ, ఈఓ చంద్రశేఖర్, ఓసీ విభాగం డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, పట్టణ వైస్ కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు.


యల్లనూరు మండలం వెన్నపూసపల్లిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి రూరల్: ఊబిచెర్లలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ చిదంబరి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: హెచ్.సోదనపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచులు రాంభూపాల్‌రెడ్డి, పరమేశ్వరెడ్డి,ఎంపీటీసీ కాటమయ్య, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప పాల్గొన్నారు.


గుంతకల్లులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్


పామిడిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట

గార్లదిన్నె: మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మిడ్ పెన్నార్ డ్యాంలో ప్రధానమంత్రి మత్స్యసాగు యోజన కింద 3.29 లక్షలు, మిషన్ ఫింగలింగ్స్ ద్వారా 4.94 లక్షల చేప పిల్లలు వదిలారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం మత్స్యకార సంఘాలకు, లైసెన్స్ మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోందన్నారు. 50 ఏళ్లున్న మత్స్యకారులకు పింఛన్ అందజేస్తున్నారన్నారు. మిడ్ పెన్నార్ డ్యాంలో 300 మంది లైసెన్స్ మత్స్యకార కుటుంబాలు ఉన్నాయన్నారు. నాలుగేళ్లుగా డ్యాంలో పూర్తిగా నీరు ఉండడంతో మత్స్యకారులు చేపలు పట్టుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. డ్యాం పరిసరాల్లో 10 కిలోమీటర్లు లోపల ఉన్న మత్స్యకారులు ఎవరైనా సభ్యత్వం రుసుం చెల్లించి లైసెన్స్ పొందవచ్చన్నారు. అనంతరం డ్యాంలోకి రోహు, కట్ల, మృగల రకాల చేప పిల్లలు వదిలారు. ఎంపీపీ వెంకటనారాయణ, సర్పంచు ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, మత్స్య శాఖ జిల్లా అధికారి చంద్ర శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీటీసీ ధనుంజయ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఆసీఫ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీఆర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఆలూరి సాంబశివారెడ్డి

నగలు, నగదు అపహరణ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఉమామహేశ్వరనగర్‌కు చెందిన రోషమ్మ ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఇంటి తాళాలను పగులగొట్టి లోనికి చొరబడిన దుండగులు బీరువాలోని అర తులం బంగారు కమ్మలు, రూ.40 వేలు నగదు అపహరించుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

పెద్దపప్పూరు: జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకోబోయిన యువకుడిని పోలీసులు కాపాడారు. యువకుడిని యాడికి గ్రామానికి చెందిన రంగస్వామిగా గుర్తించారు. జూటూరు రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోబోతుండగా స్టేషన్ మాస్టర్ గుర్తించి, పోలీసుల సాయంతో అడ్డుకున్నారు. అనంతరం యువకుడికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు.

ముగిసిన హెచ్చెల్సీ కోటా

అనంతపురం సెంట్రల్: కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి ఈ ఏడాది జిల్లాకు అందాల్సిన హెచ్చెల్సీ కోటా పూర్తయింది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో నీటిని నిలుపుదల చేశారు. ఇప్పటి వరకూ 17.363 టీఎంసీల నీటిని విడుదల చేయగా ప్రవాహ నష్టాలు పోనూ జిల్లా సరిహద్దులో 16.070 టీఎంసీలు చేరినట్లు హెచ్చెల్సీ ఎస్‌ఈ రాజశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయానికి 495 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 6,802 క్యూసెక్కుల నీటిని కాలువలకు వదులుతున్నారు. కనిష్టంగా 14.814 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. జిల్లాలోని పీఏబీఆర్‌లో 2.403 టీఎంసీలు, ఎంపీఆర్‌లో 0.605 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నట్లు ఎస్‌ఈ రాజశేఖర వివరించారు.

మా మంచిని ప్రజలు గుర్తిస్తే చాలు

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి
- రూ.3.8 కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గుంతకల్లుటౌన్: 'చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ పాలనలో గుంతకల్లును అభివృద్ధి చేశాం. మేము చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తే చాలు. తమకు ప్రతిపక్షాల కితాబు అక్కర్లేదు' అని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు వాల్మీకిసర్కిల్ నుంచి దోనిముక్కల బ్రిడ్జి వరకు రూ.3.80 కోట్లతో రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తాను రోడ్డు మంజూరు చేయించానని, మూడు నెలల్లోపు రోడ్డును ప్రారంభిస్తానన్నారు. రోడ్డు వేయించడం చేతకాని గత పాలకులు గుంతలు పడిన రోడ్డుపై సెల్ఫీలు దిగడం శోచనీయమన్నారు. ప్రభుత్వాస్పత్రిలో బ్లడ్‌బ్యాంక్, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఆర్‌డీఓ ఆఫీసు, ఆస్పత్రి అభివృద్ధికి రూ.16 కోట్లు చేయించిన విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలకు మంచి చేశాము కాబట్టే ధైర్యంగా తిరుగుతున్నామని, ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మాని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు. ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ ఓబుళరెడ్డి మాట్లాడుతూ రూ.3.80 కోట్లతో 1 కి.మీతో పాటు సీసీ రోడ్డు దీనికి లింక్‌గా 4.9 కి.మీ మేర బీటీ.రోడ్డును వేయనున్నామన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రూ.28 కోట్లు, గుత్తి-కసాపురం వరకు రోడ్డు మరమ్మతు, ఇతర పనులకు రూ.1.80 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రసాద్‌రెడ్డి, డీఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈ సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, కౌన్సిలర్లు భాస్కర్, చెన్నమ్మ, జెడ్పీటీసీ కదిరప్ప, పార్టీ పట్టణాధ్యక్షుడు సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

వీధి వ్యాపారుల షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మౌలానా అబుల్ కలాం సర్కిల్‌లో వీధి వ్యాపారస్తులకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేయించిన సుమారు 40 రేకుల షెడ్లను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని ప్రారంభించారు. కేక్‌ను కట్ చేసి చిరువ్యాపారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్‌పర్సన్, కౌన్సిలర్ చాంద్‌బాషాను వీధి వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వైస్ చైర్‌పర్సన్ మైమూన్, మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్ చాముండేశ్వరి పాల్గొన్నారు.

బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ


వలిబాషా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: పట్టణానికి చెందిన సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వలిబాషా సాహెబ్ భార్య ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది విశాంత్రి తీసుకుంటోంది. మంగళవారం ఎమ్మెల్యే బాధితురాలితోపాటు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, మైనార్టీ సెల్ యూత్ ప్రెసిడెంట్ మహబూబ్‌బాషా, హాజీవలిదర్గా ప్రెసిడెంట్ షామీర్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా చుక్కలూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త విశ్వనాథ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి చేరుకుని విశ్వనాథ్ మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

గార్లదిన్నె: జంబులదిన్నె కొట్టాలలో విద్యుదాఘాతంతో ఓయువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. గార్లదిన్నెకు చెందిన వేణుగోపాల్ జంబులదిన్నె కొట్టాలో విద్యుత్ స్తంభం పై ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ లైన్ తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికులు అనంతపురం తరలించారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజ

యాడికి: మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో రూ.40 లక్షలతో డ్రైనేజీ పనులకు మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ , ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న భార్యపై గొడ్డలితో దాడి

గుత్తి: అనుమానం పెనుభూతమైంది. తాగుడుకు బానిసైన వ్యక్తి చివరకు నిద్రిస్తున్న తన భార్యపై గొడ్డలితో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన మేరకు... గుత్తి ఆర్‌ఎస్‌లోని ఎస్సీ కాలనీకి చెందిన రవి, దేవి దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. మద్యానికి బానిసైన రవి జులాయిగా మారాడు. ఈ క్రమంలోనే మద్యం కొనుగోలుకు డబ్బు ఇవ్వాలంటూ తరచూ భార్యను వేధించేవాడు. దీనికి తోడు కొన్ని రోజులుగా భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో మంగళవారం వేకువజామున నిద్రలో ఉన్న భార్యపై గొడలితో దాడి చేశాడు. తలపై మూడు సార్లు నరికాడు. రక్తపు మడుగులో పడి ఉన్న దేవిని చూసి చనిపోయిందని భావించి పరారయ్యాడు. విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే దేవిని గుత్తిలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రవిని అదుపులోకి తీసుకున్నారు. దాడికి వినియోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై సీఐ వెంకట్రామిరెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


చికిత్స పొందుతున్న దేవి


పోలీసులు అదుపులో ఉన్న నిందితుడు రవి

వ్యక్తి దారుణహత్య


హతుడు నాగార్జున

యల్లనూరు: భూ వివాదంలో ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న పరస్పర దాడుల్లో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... యల్లనూరు మండలం మేడికుర్తికి చెందిన నాగార్జున, నిట్టూరు నివాసి ఆర్.వెంకటరెడ్డికి ఆయా గ్రామాల సరిహద్దున పొలాలు ఉన్నాయి. ఆ పొలాల మధ్య గట్టు విషయంగా ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. గట్టు మాదంటే మాదంటూ ఇద్దరూ తరచూ ఘర్షణ పడేవారు. ఈ క్రమంలో భూ సర్వే చేయించారు. సర్వే అనంతరం నిర్దేశించిన హద్దుల్లో మంగళవారం ఉదయం వెంకటరెడ్డి స్తంభాలను పూడుస్తుంటే అక్కడే ఉన్న నాగార్జున, అతని చిన్నాన్న కంబగిరి అడ్డుకున్నారు. ఆ సమయంలో గొడవ తారాస్థాయికి చేరుకుంది. వెంకటరెడ్డి, ఆయన కుమారుడు పెద్దిరెడ్డి గడ్డపారతో నాగార్జున (36) తలపై బాదడంతో తీవ్ర రక్తస్రావమైంది. కుటుంబసభ్యులు వెంటనే తాడిపత్రిలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక నాగార్జున మృతి చెందాడు. ఇదే ఘటనలో గాయపడిన కంబగిరి చికిత్స పొందుతున్నాడు. హతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తి దుర్మరణం

గార్లదిన్నె: విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన మేరకు.. గార్లదిన్నె మండలం కేశవాపురానికి చెందిన నాగేంద్ర (38), కల్లూరులో హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి గార్లదిన్నె నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతూ కల్లూరు వద్ద 44వ జాతీయ రహదారిపై అంబేడ్కర్ సర్కిల్ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో నేరుగా వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పద్మావతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు


గాయపడిన అఫ్రోజ్

గుంతకల్లు టౌన్: కుక్కల దాడిలో ఓ చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు... గుంతకల్లులోని అల్లీపీరా కాలనీకి చెందిన షేక్ నూర్ మహమ్మద్, నస్రీన్ దంపతుల మూడేళ్ల వయసున్న కుమార్తె అఫ్రోజ్... ఓ ప్రైవేట్ స్కూల్‌లో నర్సరీ చదువుతోంది. సోమవారం మధ్యాహ్నం తల్లి స్కూల్ వద్దకెళ్లి కుమార్తెను పిలుచుకుని ఇంటికి వెళుతుండగా చిన్నారిపై వీధి కుక్క దాడి చేసింది. స్థానికులు వెంటనే కుక్క బారి నుంచి తల్లీబిడ్డను కాపాడి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వీధుల్లో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి విన్నవించారు.

చెత్తసేకరణ వాహనాల బిల్లులు చెల్లించిన ఎమ్మెల్యే


బిల్లు చెల్లిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కమిషనర్

తాడిపత్రిటౌన్: చెత్తసేకరణ వాహనాల రిపేరీ బిల్లులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చెల్లించారు. వివరాలు..మున్సిపాలిటీకి సంబంధించిన రెండు చెత్త తీసుకెళ్లే వాహనాలకు 10 నెలల క్రితం ఓ షోరూంలో రిపేరీ చేయించారు. అయితే అందుకు సంబంధించిన బిల్లును చెల్లించేందుకు మున్సిపల్ పాలకవర్గం సమ్మతించలేదు. దీంతో షోరూం యాజమాన్యం వాహనాలను షోరూం కు తరలించి బిల్లు చెల్లించి తీసుకెళ్లాలని తేల్చేసింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కమిషనర్ రవి ద్వారా రూ.21 వేలు చెల్లించారు. ఇదిలా ఉండగా షోరూం ముగ్గురు టీడీపీ కౌన్సిలర్ల యాజమాన్యంలో ఉండటం గమనార్హం.

లింగ నిర్ధారణ చట్టంపై చైతన్య పరచండి

- వైద్యాధికారుల సమావేశంలో డీఎం హెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి

అనంతపురం మెడికల్: లింగ నిర్ధారణ చట్టం, చట్టం అతిక్రమణతో ఎదురయ్యే ఇబ్బందులు, ఆడబిడ్డ ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు విస్తృతం చేయాలని వైద్యాధికారులను డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి ఆదేశించారు. మంగళవారం ఉదయం తన చాంబర్‌లో వైద్యాధికారులతో ఆమె సమావేశమయ్యారు. వివిధ పీహెచ్‌సీల వారీగా వైద్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి పీహెచ్‌సీలో నెలకు పది ప్రసవాలు తప్పక జరగాలన్నారు. పీహెచ్‌సీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సంబంధించిన అన్ని భవనాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. దృష్టి లోపం బాధపడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో గుర్తించిన ఉన్న వారికి శస్త్రచికిత్సలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెఫరల్ కేసులకు వైద్యం పూర్తి స్థాయిలో అందాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఓ గిరిజామనోహర్, స్టాటిస్టిక్స్ అధికారి మారుతీప్రసాద్, డెమో ఉమాపతి, డిప్యూటీ డెమో త్యాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ భ్రమరాంబదేవి (చిత్రంలో) వైద్యాధికారులు

డిసెంబర్ 7 నుంచి జాతీయ మహాసభలు

గుంతకల్లు రూరల్: డిసెంబర్ 7 నుంచి 10 వరకూ ఢిల్లీలో ఏబీవీపీ జాతీయ మహాసభలు జరగనున్నాయి. ఈమేరకు మహాసభల పోస్టర్లను మంగళవారం ఏబీవీపీ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో శంకరానంద కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ ఆవిష్కరించారు.

అమృత్ మహోత్సవ వర్ష, రాష్ట్రీయ ఆదివాశన్ జాతీయ మహాసభలను ఢిల్లీలోని డీడీఏ మైదానంలో నిర్వహించనున్నట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

గుంతకల్లుటౌన్: పట్టణానికి తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తిమ్మాపురం వద్ద నున్న బావి నుండి నీటి సరఫరా పునరుద్ధరణకు గానూ రూ.1.35 కోట్లతో పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మంగళవారం చైర్ పర్సన్ భవానని అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చైర్‌పర్సన్ భవాని, వీసీ మైమూన్, కమీషనర్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు రోజుల క్రితం మరణించిన మాజీ ఎమ్మెల్యే జగదీష్ మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా వార్డుల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు చేపట్టబోయే పనులకు కౌన్సిల్ తీర్మానించింది. వీసీ మైమూన్, కమిషనర్ మల్లికార్జున, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ భవాని

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి



గుంతకల్లులో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



తాడిపత్రిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జీకేఎస్‌లో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గుంతకల్లుటౌన్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధనే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం దోనిముక్కలరోడ్డు ఆర్‌డీటీ ఆఫీసు వద్ద పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే గొప్పతనాన్ని ఆయన వివరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, మార్కెట్‌యార్డు చైర్మన్ మోహన్, కౌన్సిలర్లు భాస్కర్, చెన్నమ్మ, లింగన్న,కోఆప్షన్‌సభ్యులు రాజశేఖర్, నూర్‌నిజామి, జెడ్పీటీసీ కదిరప్ప, పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మాజీ కన్వీనర్ ఎద్దుల శంకర్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని మంగళవారం ఏపీ బీసీ సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి ఏపీ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ హయాంలోనే పోరాటాలు సాగించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

తాడిపత్రిటౌన్: కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ అన్నారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బడుగుబలహీనుల కోసం చేసిన పోరాటాలను కొనియాడారు. వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ బాబా, వైఎస్సార్‌సీపీ నాయకులురామశేఖర్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీపీఐ, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, అధ్యక్షుడు నారాయణరెడ్డి, మండల కార్యదర్శి నాగరంగయ్య, పెద్దపప్పూరు కార్యదర్శి చింతాపురుషోత్తం, ఓబులేసు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి సభ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, రాష్ట్ర మహిళా విభాగం సభ్యురాలు నిర్మలరెడ్డి, కౌన్సిలర్లు వరద రాజులు, కేవీ రమణ, ఖాజా ఖాన్, నాయకులు కెఎం రంగనాయకులు, జీఎం బాషా, భీమలింగ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

•ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్య ఇస్తున్నారని గుర్తు చేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, జెడ్పీటీసీ భాస్కర్, నార్పల ఎంపీపీ నాగేశ్వర రావు, మండల కన్వీనర్ నరేష్, సర్పంచ్ పార్వతి, పూల నారాయణస్వామి, ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు కొండమ్మ, ముత్యాలశీన బలపనూరు అశోక్‌కుమార్, మిద్దె కుళ్లాయప్ప, ఎస్సీసెల్ కన్వీనర్ కాటమయ్య, గంగరాజు, సాకే లక్ష్మినారాయణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలో మంగళవారం మహాత్మా జ్యోతి రావుపూలే వర్ధంతి నిర్వహించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, రవి, అంజి, ప్రజాసంఘాల నాయకులు, వెంకట, ఓబులేసు యాదవ్, వాల్మీకి గోపాల్ పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు

పెద్దవడుగూరు : చిత్రచేడు గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

యల్లనూరు: పెద్దమల్లేపల్లి, కల్లూరు, చింతకాయమంద, బొప్పేపల్లిలో బుధవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. పెద్దమల్లేపల్లిలో గ్రామసచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్‌హెల్త్‌క్లినిక్, కల్లూరులో ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, చింతకాయమందలో గ్రామసచివాలయం, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, బీటీ రోడ్డు ప్రారంభం, బొప్పేపల్లి, కూచివారిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

అలరించిన కోలాటం ప్రదర్శన

పెద్దపప్పూరు: అశ్వత్థ నారాయణస్వామి క్షేత్రంలో మంగళవారం ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పెద్దపొడమలకు చెందిన కట్టెల కోలాటం బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తులకు ఆలయ చైర్మన్ చిక్కేనపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

గుంతకల్లు రూరల్: ప్రభుత్వం జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మొలకలపెంట గ్రామంలో పర్యటించారు. వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు.

మహిళకు తీవ్రగాయాలు

గుత్తి: పట్టణంలోని జెండా వీధి కి తిరిగే చోట మంగళవారం ఆటో కడ్డీలు తగిలి లో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. గుంతకల్లు మండలం గుర్రబాడుకు చెందిన సావిత్రమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో ఎస్ఎస్ పల్లికి బయలు దేరింది. అయితే గుత్తిలోని జెండా వీధి వద్ద మరో ఆటోలో ఉన్న కడ్డీలు సావిత్రమ్మకు తగిలాయి. ప్రమాదంలో సావిత్రమ్మ తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గుత్తి గేట్స్ కాలేజీకి ఎన్‌బీఏ గుర్తింపు



గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ

గుత్తి: గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీకి ఎన్‌బీఏ(నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) హోదా దక్కింది. మేరకు న్యూఢిల్లీ టెక్నాలజీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉన్నతాధికారులు ఈమంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్రక్టానిక్స్ బ్రాంచ్‌కు ఉన్నత విద్యా ప్రమాణాలు, విద్యా బోధన, విద్యార్థుల చేరిక, ప్లేస్‌మెంట్ వంటి అంశాల ఆధారంగా ఎన్‌బీఏ హోదా దక్కింది. ఇదే సంవత్సరంలో గేట్స్ కాలేజీకి న్యాక్- ఏ గుర్తింపు, అటానమస్ హోదా వచ్చింది. ఇపుడు ఏకంగా ఎన్‌బీఏ హోదా రావడంతో గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, సీఎండి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల ముంగిటకే జగనన్న పాలన



నిదనవాడలో సమస్యలపై ఆరా తీస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: జగనన్న ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన అందిస్తున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. మంగళవారం ఇరువెందల, రాచేపల్లి, నిదనవాడ, ఆనందరావుపేట గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో సమస్యలపై ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ సునీత, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎస్. పీ. నారాయణరెడ్డి, చెన్నకేశవులు, అమర్‌నాథ్‌రెడ్డి, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నార్పల: ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా గూగూడులో వెలసిన ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచు రమణ కుమారి, ఎంపీటీసీ రాజారెడ్డి, కో-ఆప్షన్ షాబీరా పూజలు ప్రారంభించారు. స్వామికి పంచామృతాభిషేకం, హనుమాన్ చాలీసా పారయణం చేపట్టారు. ఈఓ శోభా, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గోపాల్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

గార్లదిన్నె: సాగు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సీపీఎం నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలన్నారు. అలాగే ఇళ్లు లేని నిరుపేదలందరికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేయాలన్నారు. నాయకులు నాగరాజు, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

పుట్లూరు: శనగలగూడూరు గ్రామంలో మంగళవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు శివపార్వతుల కల్యాణం చేపట్టారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

తాడిపత్రిటౌన్: తాడిపత్రి టైలర్స్ కాలనీ, పోరాట కాలనీ, రూరల్ పరిధిలోని ఉసేనాపురంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జావీద్‌ఖాద్రీ, పల్లె నాగేశ్వరరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.